ప్రజాశక్తి

గురువారం 14 మార్చి 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

సిఎఎపై ఆగ్రహం

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ధర్నా, ప్రదర్శనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్, గన్నవరం : పౌరసత్వ సవరణ చట్టానికి (సిఎఎ) వ్యతిరేకంగా బుధవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో వామపక్షాల ఆధ్వర్యాన నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.



గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో నిరసన తెలుపుతున్న వామపక్షాల నేతలు

విజయవాడ వన్‌టౌన్, గన్నవరంలలో ధర్నాలు నిర్వహించారు. గన్నవరంలో జాతీయ రహదారిపై ర్యాలీ, గాంధీ బొమ్మ సెంటర్లో సభ నిర్వహించారు. గన్నవరంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, సిపిఐ కృష్ణాజిల్లా నాయకులు కాట్రగడ్డ జోషి, వామపక్షాల నాయకులు కె.వెంకటేశ్వరరావు, ఎం.ఆంజనేయులు, అనుమోలు వెంకటేశ్వరరావు, మల్లంపల్లి జయమ్మ, ఏసుదాసు, పెద్దు వాసుదేవరావు, విజయరావు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే విజయవాడ వన్‌టౌన్‌లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో వామపక్షాల నేతలు మాట్లాడుతూ బిజెపి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందన్నారు. దేశంలో హిందూ తాలిబాన్ల రాజ్యాన్ని స్థాపించడం కోసం బిజెపి సిఎఎను తీసుకువచ్చిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థనే ప్రశ్నించే సమస్యగా ఇది మారుతుందన్నారు. దీనికి వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సిఎఎ ప్రమాదం గురించి అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు బిజెపితో కలిసి పనిచేయడంపై పునరాలోచించుకోవాలని సూచించారు. భారత భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని యువతీ యువకులు సిఎఎకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.



విజయవాడ వన్‌టౌన్లో నిరసన తెలుపుతున్న వామపక్షాలు

మారుతున్న రాజకీయం

- సార్వత్రిక ఎన్నికలకు ముందు అమల్లోకి సిఎఎ
- పలు నియోజకవర్గాల్లో కీలకంగా ముస్లింల ఓట్లు
- బిజెపితో జతకట్టిన టిడిపి, జనసేన అభ్యర్థులపై ప్రభావం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు ముందు పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎ) బిజెపి తెరపైకి తీసుకురావడంతో రాజకీయ పరిస్థితులు మారిపోతున్నాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సిఎఎను అమలులోకి తేవడంతో వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీతో జతకట్టిన టిడిపి, జనసేన అభ్యర్థులపై దీని ప్రభావం పడుతుందనే అభిప్రాయం ఆ రెండు పార్టీలు భయపడుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజులు ముందే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎ) ముందుకు తీసుకురావడంపై ముస్లిములు ఆందోళన చెందుతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులపైన ప్రభావం పడుతుందనే చర్చ సాగుతోంది.

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ముస్లిములు గణనీయ సంఖ్యలో ఉన్నారు. ఆ నియోజకవర్గాల్లో ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే పరిస్థితి ఉంది. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అత్యధికంగా 60 వేల మంది ముస్లిం ఓటర్లున్నారు. మైలవరం, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ముస్లిం, ఇతర మైనార్టీ వర్గాల ఓట్లు గణనీయ సంఖ్యలో ఉన్నాయి. కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గంలో అత్యధికంగా 29 వేల ముస్లిం ఓటర్లున్నారు. కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో 21 వేల ఓట్లు, గుడివాడలో 12 వేల ఓట్లు, పెడన, గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ 5 వేల నుంచి 8 వేల వరకు ముస్లింల ఓట్లు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాల్లో ఈ ఓట్లు ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించే స్థితిలో ఉన్నాయి. దీంతో బిజెపితో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్న టిడిపి, జనసేన కూటమికి ముస్లిములు దూరమైతే ఫలితాలు తారుమారయ్యే పరిస్థితి నెలకొందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

కొద్దికాలం రాజకీయాలకు దూరం

- తిరువూరు ఎంఎల్‌ఎ రక్షణనిధి
- బిజెపికి అనుకూలంగా వ్యాఖ్యలు

ప్రజాశక్తి - తిరువూరు : కొంతకాలం తాను రాజకీయాలకు, వైసిపి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తిరువూరు వైసిపి సిట్టింగ్ ఎంఎల్‌ఎ కొక్కిలిగడ్డ రక్షణనిధి తెలిపారు. సుమారు రెండు నెలల తర్వాత తిరువూరు వచ్చిన ఆయన బుధవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వైసిపి అధిష్టానం చేసిన సర్వేలో తిరువూరు నియోజకవర్గ ప్రజలు 69 శాతం మంది తనను మూడోసారి కూడా ఎంఎల్‌ఎగా కోరుకుంటున్నట్లు వెల్లడైందని తెలిపారు. కానీ మళ్లీ రీ సర్వే చేసి తనను పక్కన పెట్టారన్నారు. తనను ఎందుకు పక్కన పెట్టారో అర్థంగాని ప్రశ్నగా మిగిలిపోయిందన్నారు. వైసిపి అధిష్టానం తనకు ఎంఎల్‌ఎ సీటు ఇస్తానని రాయబారం పంపినా తానే ఆ పార్టీ తరపున పోటీచేయనని చెప్పినట్లు పేర్కొన్నారు. రాజకీయాల్లో ఏదైనా జరుగుతుందన్నారు. తనను నమ్ముకున్న నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. పార్టీ అధిష్టానం చేసిన పనికి తన మనసు గాయపడిందని, వ్యక్తిగతంగా ఎంతో బాధపడపడ్డానని అవేదన వ్యక్తం చేశారు. తిరువూరు నియోజకవర్గంలో పదేళ్లపాటు తాను పార్టీ కోసం కష్టపడినట్లు చెప్పారు. రాష్ట్రంలో 'గడప గడపకు ప్రభుత్వం' కార్యక్రమాన్ని మొట్టమొదటిగా పూర్తి చేసింది తానేనన్నారు. కేంద్రంలో ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి మళ్లీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఎవరూ ఊహించని విధంగా ఎంఎల్‌ఎ రక్షణనిధి ప్రధానిని పొగడటం పలు ఊహాగానాలకు తావిస్తుంది. వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కొలికిపూడి శ్రీనివాసరావును పక్కనపెట్టే అవకాశం ఉందని చర్చలు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో బిజెపి, టిడిపి, జనసేన కూటమిలోని ఏదో పార్టీ అభ్యర్థిగా పోటీ చేయబోతున్నారా అని విలేకరులు రక్షణనిధిని ప్రశ్నించగా, రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చన్నారు. రక్షణనిధిని వైసిపికి చెందిన జడ్‌పిటిసి రామచంద్రారెడ్డి, పలువురు సర్పంచులు, నాయకులు, నగర పంచాయతీ కౌన్సిలర్లు కలిసి కొద్దిసేపు రాజకీయ పరిణామాల గురించి చర్చించారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు

- 18 నుండి ప్రారంభం
- 178 పరీక్షా కేంద్రాలు
- 33,007 మంది విద్యార్థులు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జల్లాలో మొత్తం 33007 మంది విద్యార్థులు త్వరలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్నారు. వీరిలో 17414 మంది బాలురు కాగా, 15593 మంది బాలికలు ఉన్నారు. పరీక్షలకు హాజరయ్యే వారిలో 28190 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉన్నారు. వీరిలో 14,541 మంది బాలురు ఉండగా, 13649 మంది బాలికలు ఉన్నారు. గతంతో పరీక్షలు తప్పి ప్రైవేటుగా కట్టుకొని పరీక్షలు రాస్తున్న వారి సంఖ్య కూడా వేలల్లోనే ఉంది. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా 4,817 మంది ప్రైవేటు విద్యార్థులు ఉన్నారు. వీరిలో 2873 మంది బాలురు కాగా, 1944 మంది బాలికలు ఉన్నారు. ఎన్టీఆర్ జిల్లావ్యాప్తంగా 20 మండలాల్లో కలిపి రెగ్యులర్ విద్యార్థుల్లో ప్రభుత్వ పాఠశాలల వారి కంటే ప్రైవేటు పాఠశాలల విద్యార్థులే అధికంగా ఉన్నారు. బాలబాలికలు కలిపి దాదాపు 12,492 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, సుమారు 15,698 మంది ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. అత్యధికంగా విజయవాడ తూర్పు మండలం, విజయవాడ నార్త్, విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట, నందిగామ మండలాల నుంచి ఎక్కువ సంఖ్యలో ఉండగా, ఎ.కొండూరు, పెనుగంచిప్రోలు, రెడ్డిగూడెం, వీరులపాడు మండలాల నుంచి తక్కువ సంఖ్యలో ఉన్నారు. 20 మండలాల్లో పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా 178 కేంద్రాలను అందుబాటులోకి తెచ్చారు. ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట, విజయవాడ సెంట్రల్, విజయవాడ తూర్పు, విజయవాడ నార్త్, విజయవాడ రూరల్, విజయవాడ వెస్ట్ మండలాల్లో ఎక్కువ సంఖ్యలో కేంద్రాలు ఉన్నాయి. పరీక్షల నిర్వహణకు పటిష్టమైన పోలీసు బందోబస్తుకు చర్యలు తీసుకుంటున్నారు. 19 పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీసులు రక్షణ చర్యలు తీసుకోనున్నారు. పరీక్షల పర్యవేక్షణకు ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున మొత్తం 178 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, డిపార్ట్‌మెంటల్ అధికారులను కూడా నియమించారు. వీరు కాకుండా ఇద్దరు అడిషనల్ డిపార్ట్‌మెంట్ల అధికారులను, 50 మంది అధికారులను కస్టోడియన్లుగా నియమించారు. ఐదుగురు అధికారులను ఫ్లైయింగ్ స్క్వాడ్లుగా నియమించారు. ప్రశ్నా పత్రాలను పంపిణీ చేసేందుకు 36 మంది అధికారులను రూట్ ఆఫీసర్లుగా నియమించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో కలిపి 1,620 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఈనెల 18 నుండి 30వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. మార్చి 31 నుంచే పేపర్ వాల్యుయేషన్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 8 వరకు ఇది కొనసాగుతుంది. విజయవాడ పున్నమ్మతోటలోని బిషప్ అజరయ్య బాలికల పాఠశాలతోపాటు బిషప్ హజరయ్య ఇంగ్లీషు మీడియం పాఠశాలలో స్పాట్ వేల్యూయేషన్ నిర్వహించనున్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లకు ఫిబ్రవరి 28న ఒకరోజు పాటు పరీక్షల నిర్వహణకు అవసరమైన ఓరియంటేషన్ ప్రోగ్రామ్ కూడా నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు దాదాపు పూర్తయినట్లు అధికారులు తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : రానున్న సాధారణ ఎన్నికలను నిష్పక్షపాత, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రణాళికాయుతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ డిల్లీరావు.. డీఆర్‌వో వి.శ్రీనివాసరావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా నవీకరణ, వివిధ ఫారాల పరిష్కారం, క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియ, పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ), ఎన్నికల వ్యయ పరిశీలన తదితరాలపై కలెక్టర్ డిల్లీరావు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఫామ్ 6, 7, 8 దరఖాస్తుల పరిష్కారాన్ని వివరిస్తూ ఫారం-6కు సంబంధించి 3,571, ఫారం-7కు సంబంధించి 1,361, ఫారం-8కు సంబంధించి 2,113 దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉందని.. వీటిని అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో డీవీ కష్ణ (సీపీఐ-ఎం), వై.రామయ్య (టీడీపీ), బి.కిరణ్ (ఐఎన్‌సీ), కె.పరమేశ్వరరావు (ఆప్), వై.ఆంజనేయరెడ్డి (వైఎస్ఆర్‌సీపీ), ఎస్‌కే కరీం (బీజేపీ), ఎం.వినోద్ కుమార్ (బీఎస్పీ), ఎలక్షన్ సెల్ సూపరిండెంటెంట్ ఎం.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : గురువారం సాయంత్రం 6.31

సహర్ : శుక్రవారం ఉదయం 5.02

పబ్లిక్ హెల్త్ యూనిట్ ప్రారంభం


వీల్‌చైర్‌ను, స్ట్రక్చర్ అందజేస్తున్న దాతలు

ప్రజాశక్తి - వత్సవాయి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటినుండి వైద్య రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, పేదలు సామాన్యులందరికీ ప్రభుత్వ వైద్యశాలలో కార్పొరేట్ వైద్యం అందించాలనే సంకల్పంతో అడుగులు వేస్తున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. వత్సవాయి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌ను రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ 60 రకాల టెస్టులు చేయడమే కాకుండా ఈ యూనిట్ ద్వారా అన్ని రకాల సమస్యలకు టెస్టులు చేయవచ్చని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని అన్నారు. అనంతరం చెంబేటి వెంకటేశ్వర్లు పేరు మీద స్ట్రక్చర్, వీల్ చైర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు హాస్పిటల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ చేయూత అందజేత

ప్రజాశక్తి - వత్సవాయి : వైఎస్ఆర్ చేయూత కార్యక్రమం వత్సవాయిలోని వాసవి కళ్యాణ మంటపం హాల్‌లో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగిపోగు.శిరీష అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావుతో కలిసి వైఎస్ఆర్ చేయూత లబ్దిదారులకు రూ.7,23,18,750 చెక్కును లబ్దిదారులకు అందించారు.


కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : మండలంలోని మాగల్లు గ్రామంలో మంగళవారం మహిళల జీవనోపాధి కల్పనకు తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏటిపట్టు 10 గ్రామాల మహిళలకు 100 కుట్టి మిషన్‌లు పంపిణీ చేశారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు హయాంలో ఐటికి పెద్దపీట వేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట అన్నారు.

మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం రాఘవాపురం గ్రామంలో రూ.28 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం శంకుస్థాపన చేశారు. పల్లగిరి గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పల్లగిరి గ్రామంలో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైనేజీ – సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను.. పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

మహిళ అనుమానాస్పద మృతి



ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండలంలోని వాగుఒడ్డు వారి గూడెంలో నివాసం ఉంటున్న నాటక రాని లక్ష్మి అనే వివాహిత బుధవారం తెల్లవారు జామున తను ఉంటున్న గదిలో దూలానికి చీరతో ఉరివేసుకుని అనుమా నాస్పదంగా మృతిచెందింది. స్థానికుల కథనం ప్రకారం... రెడ్డిగూడెం గ్రామానికి చెందిన నాటక రాని అంకయ్య గుడివాడకు చెందిన లక్ష్మీ (28)తో కొన్నేళ్లక్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె కలిగి ఉన్నారు. కొంతకాలంగా తన సొంత అక్కకూతురిని చేరదీసి ఆమెతో ఉంటున్నాడు. దీంతో కొంతకాలం నుండి భర్త వేధింపులు తాళలేక ఉరివేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మహిళాభివృద్ధితోనే సమాజ పురోగతి


ఉపాధ్యాయినీలను సన్మానించిన యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా యుటిఎఫ్ పేట మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మండల శాఖ అధ్యక్షులు జి.పల్లవి అధ్యక్షతన పట్టణంలోని టీచర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐద్వా నాయకురాలు ఎస్.నాగమణి మాట్లాడుతూ గతంలో ఉన్న అనేక సామాజిక దురాచారాలు సతీసహగమనం, బాల్యవాహాలు వంటి వాటి గురించి ఎంతోమంది మహానుభావులు పోరాడి వాటిని రూపుమాపారని అన్నారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య మాట్లాడుతూ సమాజ పురోగతి మహిళలపై ఆధారపడి ఉందన్నారు. జిల్లా కార్యదర్శి జె.సుధానంద్, మండల శాఖ అధ్యక్షురాలు జి.పల్లవి మాట్లాడుచూ చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత పెరగాలని, 33శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట మండలంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళామణులు పారా.ఎలకమ్మ (మున్సిపల్ వర్కర్), వైకుంఠపు ప్రమీల రాణి (అంగన్వాడీ టీచర్), చిక్కం.పద్మ (మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకురాలు), బి.సత్యావతి (అసిస్టెంట్ డిపో క్లర్క్ – ఆర్టీసీ), సంగీతం మేరీ రాఘవమ్మ (ఉపాధ్యాయురాలు), ఆలేటి ప్రభ (గ్రంథాలయ అధికారిణి), వి.వి.నాగలక్ష్మి (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్)లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి జి.ముక్తేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్వి సత్యనారాయణ, టి జయసుధ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అల్లిక నరసింహారావు, యుటిఎఫ్ నాయకులు మణిమాల రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి 70వ వసంత వేడుకలు



మోహన్‌రావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్ర ఎయిర్ వింగ్ ఎన్‌సిసి 70వ వసంత వేడుకలు బుధవారం నిర్వహించారు. వేడుకల్లో ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ కార్యదర్శి కెఎల్‌వి.మోహన్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు, అసిస్టెంట్ హెడ్‌మాస్టర్ శ్రీరామ్ ఇందిరతో కలిసి తొలుత ఎన్‌సిసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల్లో 70 ఏళ్లుగా ఎన్‌సిసి ఉండటం గర్వకారణమన్నారు. అనంతరం ఇప్పటివరకు తమకు విద్యా బుద్ధులు నేర్పిస్తున్న 27 మంది ఉపాధ్యాయులకు విద్యార్థులు చిత్రించిన పెయింటింగ్‌లను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు రకరకాల అంశాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఎన్సిసి ప్రథమ అధికారి బి. బ్రహ్మేశ్వర రావు నిర్వహించారు. వ్యాఖ్యాతగా తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల ప్రతినిధి చిట్టా రాజశేఖర్, జే ఆనంద కుమార్, కె.శ్రీనివాస్, డి.డి.కె.రంగమణి, తదితరులు పాల్గొన్నారు.

పంటల అధిక దిగుబడికి సలహాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలం లోని గరికపాడు డాక్టర్ కే.ఎల్. రావు విజ్ఞాన కేంద్రంలో బుధవారం శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు పంటల ప్రధాన శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు, రైతు సోదరులు, రైతు సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాంత వ్యవసాయ పరిశోధన స్థానం లాంపారం పరిశోధన ఉపసంచాలకుల ప్రతినిధి డాక్టర్. ఎం.వి.రమణ అధ్యక్షత వహించారు. పత్తి, అపరాల, మామిడి పంటలపై నిష్ణాతులు సలహాలను అందించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణంరాజు సంస్థ గత సంవత్సరం చేపట్టిన పలు పరిశీలన, విస్తరణ కార్యక్రమాలను క్షుణ్ణంగా వివరించారు. జిల్లా సేంద్రియ వ్యవసాయం విభాగం నుండి డాక్టర్ డి.ఎం.విజయ్ కుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగమణి పాల్గొన్నారు.

ఊర చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం



ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని చెరువు బజార్‌లో రూ.4.50 కోట్లతో ఊరచెరువులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు బుధవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఊర చెరువు అభివద్ధి చేయడం సంతోషంగా ఉందన్నారు. గతంలో చెరువుకు నేడు అభివద్ధి చేసిన చెరువుకు వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు వాకింగ్ ట్రాక్, చుట్టూ ప్రహరీ, విద్యుత్ దీపాలు, పచ్చని చెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ చెరువు అభివద్ధి చేయడం వల్ల పక్కనే ఉన్న ఇళ్లకు, స్థలాలకు వ్యాల్యూ పెరుగుతుందని అన్నారు. చెరువులో కలిసే మురికి నీటిని కూడా వేరు చేసినట్లు తెలిపారు. ఊర చెరువులో ఓపెన్ జిమ్, బోటు షికారు తదితర అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని తెలిపారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని రావిరాల గ్రామంలో బీసీ కాలనీలో 270 మంది లబ్ధిదారులకు నవరత్నాలలో భాగంగా అర్హులైన వారికి ఇంటి పట్టాలను ప్రభుత్వవిప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను పంపిణీ చేశారు. ఆయన ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన వారికి ఉచితంగా ఇల్లు ఇస్తూ మహిళల పేరుతోనే పట్టాలు అందజేస్తున్నామని అన్నారు. ముంపు ప్రాంతమైన ఈ గ్రామానికి రెండు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు కేటాయించి నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ కాలనీని మోడరన్ కాలనీగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


పట్టాలందజేస్తున్న సామినేని

రోగులకు జగనన్న ఆరోగ్య కిట్లు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని 12వ సచివాలయం పరిధిలోని 25, 26వ వార్డులకు సంబంధించి జగనన్న కాలనీలో నిర్మించిన డాక్టర్ వైస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనారోగ్యంతో వచ్చిన రోగులను చూసి వారికీ జగనన్న ఆరోగ్య కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శామ్యూల్, డాక్టర్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.



వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని చాకలి బజారుకు చెందిన రేపాకుల గోపి అనారోగ్యంతో మృతిచెందాడు. ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.లక్ష వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను బుధవారం అందజేశారు.

గీతాంజలి మృతిపై నిరసన

ప్రజాశక్తి - నందిగామ : సాధారణ మహిళను అత్యంత హేళనగా దూషించి... ఆమె ఆత్మహత్యకు కారకుడైన ఉన్మాది సజ్జ అజయ్‌ను కఠినంగా శిక్షించాలని వైసిపి నాయకులు మద్దినేని ప్రభాకర్ చౌదరి అన్నారు. గీతాంజలి మృతికి నిరసనగా.. ఆమె ఆత్మహత్యకు కారకూడైన సజ్జ అజయ్ దిష్టిబొమ్మను మంగళవారం నందిగామలో దహనం చేసి గాంధీ సెంటర్ లో ఆందోళన చేశారు.



బకాయిలు చెల్లించాలని రైతుల భిక్షాటన

ప్రజాశక్తి- నందిగామ : ఖరీఫ్ పంటకు సంబంధించి ధాన్యం రైతులకు చెల్లించాల్సిన 6 కోట్ల బకాయిలు చెల్లించాలని టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఆర్డీవో రవీంద్రరావుకు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు నందిగామ గాంధీ సెంటర్లో జగనన్న ధాన్యం డబ్బులు ఇవ్వండి అని భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరస్వామి, మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, మాజీ ఎంపిపి మన్నే కళావతి, నాగయ్య ,రైతులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు నందిగామ మండలం, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పార్కింగ్ స్థలాల పరిశీలన

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలం నెమలి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఎసిపి ఎస్.మురళి మోహన్, ఎస్ఐ శ్రీను, తహశీల్దార్ డి.సుగుణ, వైసిపి జిల్లా నాయకులు కావూరి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామిని దర్శించుకున్న ఎసిపి దంపతులు

ప్రజాశక్తి - గంపలగూడెం : బుధవారం మైలవరం ఎసిపి మురళీమోహన్ దంపతులు నెమలి వేణుగోపాల స్వామిని దర్శించు కున్నారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన ఎసిపి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు.

ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలి

కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు


తోట్లవల్లూరులో మాట్లాడుతున్న హరిబాబు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: ఆరుగాలం కష్టించి పంట పండించిన రైతుకు ధాన్యం డబ్బులు మూడు నెలలు గడుస్తున్నా అందకపోవడంతో రైతులు అప్పులు ఊబిలో కూరుకుపోయారని, ధాన్యం డబ్బులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. తోట్లవల్లూరు గ్రామంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మీద రైతులకు చెల్లించాల్సిన ధాన్యం డబ్బులు వెయ్యి కోట్ల వరకు ఉందన్నారు. ప్రభుత్వం నుంచి ధాన్యం ఒక బస్తాకు మద్దతు ధర రూ.1640 ప్రకటించినప్పటికీ ఆర్‌బికె, మిల్లర్ల దోపిడీ వల్ల కేవలం రైతు నుంచి రూ.1450కు మాత్రమే కొనుగోలు చేసి రైతును నిలువు దోపిడీ చేశారన్నారు. ప్రభుత్వం స్పందించి రైతులకు వెంటనే ధాన్యం డబ్బులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చింతకుంట రాజారావు, వీరంకి శ్రీనివాసరావు, అలపర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి:** రైతులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని సిపిఎం నేతలు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, మహమ్మద్ కరీముల్లా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక గుంటూరు బాపనయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసిన 21 రోజుల్లోపు రైతుల డబ్బు జమ చేస్తామని ప్రభుత్వం చెప్పిన మాటలు బూటకమన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రెండు నెలలైనా నేటి వరకు రైతుల బకాయిలు చెల్లించకపోవడం దారుణమన్నారు. ప్రస్తుతం మినుము తీత, పంట నూర్పిడికి అవసరమైన కూలీలకు కూలి చెల్లించేందుకు, యంత్రాలకు అద్దె చెల్లించేందుకు డబ్బులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణాలు ఇచ్చేందుకు వడ్డీ వ్యాపారులు సైతం ముందుకు రావడంలేదన్నారు. రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రజలను చైతన్యపరిచేలా కళారూపాలు

పిఎన్ఎం రాష్ట్ర నాయకులు రఘు


మాట్లాడుతున్న పిఎన్ఎం రాష్ట్ర నాయకులు రఘు

ప్రజాశక్తి-గన్నవరం: వచ్చే ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్న సిపిఎం అభ్యర్థికి మద్దతుగా, ప్రజలను చైతన్యపరిచేలా కళారూపాలు ఉండాలని ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్.రఘు అన్నారు. రానున్న ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్, సిపిఐ మద్దతుతో సిపిఎం అభ్యర్థి పోటీ చేయనున్న దృష్ట్యా కళారూపాల ప్రచారం కోసం బుధవారం గన్నవరంలోని అల్లూరు శ్రీమన్నారాయణ మీటింగ్ హాల్లో ప్రజానాట్య మండలి జిల్లాస్థాయి సమావేశం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షులు కొండబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రఘు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఎర్రజెండా అనేక పోరాటాలు చేసి ప్రజల్లో గుర్తింపు పొందిందని తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన చరిత్ర ఇక్కడ ఉందని చెప్పారు. పాలక పార్టీలు అనుసరిస్తోన్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల జనంలో అసంతృప్తి పెరుగుతుందన్నారు. ఎన్నికల్లో కళారూపాల ద్వారా ప్రజల్ని చైతన్యపరచడం సులభమని తెలిపారు. అందువల్ల ప్రజా కళాకారులు ఎన్నికల్లో కీలక భూమిక పోషించాలని చెప్పారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల కళ్లకు కట్టే విధంగా కళారూపాలు తయారు చేసి ప్రదర్శిస్తామన్నారు. పాటల శిక్షణ శిబిరం కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి అనిల్, జిల్లా కార్యదర్శి ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల పరిధిలోని హంసలదీవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాలస్వామిని బుధవారం అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు సతీమణి కెప్టెన్ లక్ష్మీ దర్శించుకుని ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, యువ నాయకుడు సింహాద్రి వికాస్, కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట రెడ్డి నారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణం ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి

గ్రామ పంచాయతీ సాధారణ నిధులు రూ.5.25 లక్షలతో రహదారుల నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. స్థానిక నారాయణరావునగర్ కాలనీలో రెండు జీఎస్‌బీ రహదారులకు సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మెండు కొండలు పాల్గొన్నారు.

దొంగ పట్టాల పంపిణీపై విచారించాలి : కొల్లు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నంలో ఇటీవల పేర్ని నాని పంపిణీ చేసిన దొంగ ఇళ్ల పట్టాల పంపిణీపై విచారించాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం తహశీల్దారు కార్యాలయం వద్ద మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తన కుమారుడిని అందలం ఎక్కించడానికి పేర్ని నాని ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. చట్ట ప్రకారం చెల్లని భూములకు పట్టాలిస్తూ ప్రజలను ముంచుతున్నారని విమర్శించారు. మచిలీపట్నం నియోజకవర్గంలో సుమారు 10,800 పట్టాలు పేదలకు పంపిణీ చేశారని, అందులో తహసిల్దార్ కార్యాలయ ముద్ర లేకుండా జారీ చేసిన నకిలీ పట్టాలని తేలిందన్నారు. వెంటనే ప్రభుత్వ ముద్ర కలిగిన పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోటమర్రి బాబాప్రసాద్, గడ్డం రాజు, పంచపర్వాల కాశీ విశ్వనాథ్, మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దార్ కార్యాలయం ముందు టిడిపి నేతల ధర్నా

స్త్రీ నిధి రుణ మంజూరు పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ కింద 113 మంది లబ్దిదారులకు స్త్రీ నిధి ద్వారా రూ.78.15 లక్షల రుణ మంజూరు పత్రాలు, ఆయుష్మాన్ హెల్త్ కార్డులను జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ బుధవారం పంపిణీ చేశారు. షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతులు, పారిశుధ్య కార్మికులతో సహ వెనుకబడిన వర్గాలకు చెందిన వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో బుధవారం న్యూఢిల్లీ నుంచి దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో సంభాషించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. తొలుత కార్యక్రమంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అందిస్తున్న వివిధ రకాల ప్రభుత్వ పథకాల వివరాలను ఆయా బ్యాంక్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నేడు కార్మిక,కర్షక సమస్యలపై నిరసన

ప్రజాశక్తి-కంకిపాడు: అఖిలపక్ష రైతు సంఘాల సమన్వయ సమితి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం ఉదయం పది గంటలకు కంకిపాడు సెంటర్లో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి వి.శివశంకర్, కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి మరియదాసు కోరారు. స్వామినాథన్ కమిటీ సిఫారసు ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలని, రైతులకు రుణమాఫీ చేయాలి, అలాగే కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం చేయాలి, నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలి, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి, ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించి 200 రోజులు పని కల్పించాలని కోరారు.



ఆసుపత్రి తనిఖీ

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లిలోని కీర్తి ఆసుపత్రిని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతాభాయ్ తనిఖీ చేశారు. ఎఆర్‌టి చట్టం ద్వారా సహాయ పునరుత్పత్తి సాంకేతిక కేంద్రాన్ని ఏర్పాటుకు అనువైన సదుపాయాలను, ఏర్పాట్లను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే వైద్య సేవలు, వాటి ధరల పట్టిక పరిశీలించారు. ఆసుపత్రి యాజమాన్యం నిర్వహించాల్సిన రికార్డులు, చికిత్స విధానాలపై సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో చట్టప్రకారం నమోదు కాని వైద్యశాలలు, పరీక్షా కేంద్రాలపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని అన్ని వైద్యశాలలు, క్లినిక్స్, పాలీ క్లినిక్స్ లేబరేటరీ సెంటర్స్, స్కానింగ్ కేంద్రాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి తనిఖీ కమిటీ సభ్యులు బి.శృతి, వినీల్, గౌతమి, శ్రావణి, పి.మస్తానమ్మ, బి.రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

గృహాల బిల్లుల మంజూరులో అవకతవకలు..!

ప్రజాశక్తి-పెడన: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సొంతింటి కల గుత్తేదారులకు, ఆయా శాఖల సిబ్బందికి కోట్లు కుమ్మరించి పెడుతుంది. పెడన పట్టణ పరిధిలోని పైడమ్మ కాలనీలో 961 మంది అర్హులైన నిరుపేదలకు ఒక్కొక్కరికి సెంటు స్థలం చొప్పున నివేశ స్థలాలను కేటాయించారు. వీటిలో 450 స్లాబ్ వేశారు. 130 గృహాలు రూఫ్ లెవెల్ దశలో ఉండగా 305 బేస్మెంట్ దశలో ఉన్నాయి. మరో 706 ప్లాట్లు ఖాళీగా ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. అయితే ఖాళీ ప్లాటు, బేస్మెంట్ లెవెల్లో ఉన్న వీటికి మొదటి రెండు బిల్లులు చెల్లించడం ఆయా శాఖల అధికారుల పనితీరును తేటతెల్లం చేస్తుంది. ఒక్కో బిల్లుకు సచివాలయ సిబ్బందికి రూ.10 వేలు, గుత్తేదారునికి రూ.10 వేలు చొప్పున వసూలు చేశారని తెలిసింది. అలా చెల్లించిన లబ్దిదారులను పక్కనే ఆయా పరిధిలో ఉన్న కట్టడాల ముందు నుంచోబెట్టి ఫొటోలు తీయించి నిర్మాణం ప్రారంభించని ఫ్లాట్ నెంబర్లను నమోదు చేస్తున్నారు. హౌసింగ్, సచివాలయ సిబ్బంది, గుత్తేదారులు ఏకమవడంతో ఈ బిల్లుల అవకతవకలు పరిపాటిగా సాగుతున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మొదటి బిల్లులో రూ.34 వేలు, రెండో బిల్లు రూ.42 వేలు నగదు రూపంలో కానీ లేదా రెండు ట్రక్కుల ఇసుక, 8 ఎంఎం, 10 ఎంఎం, 12 ఎంఎం ఇనుప చువ్వలను ఇస్తారు. అంతేకాకుండా సదరు లబ్దిదారుడు కోరిన విధంగా సిమెంట్ కట్టలను కూడా ప్రభుత్వమే సబ్సిడీపై అందిస్తుంది. అంటే ఒక లబ్దిదారునికి డబ్బు, ఇసుక, ఐరన్, సిమెంటు రూపంలో మొదటి రెండు బిల్లులకు రూ.74 వేలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇలా ఈ వ్యవహారంలో మొత్తం రూ.2.25 కోట్లకు పైగా చేతులు బారినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. గుత్తేదారుడు ఈ రెండు బిల్లుల సొమ్ముతో గృహాలను కేవలం బేస్మెంట్ మాత్రమే వేసి నిలుపుదల చేశారని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. సొంత ఇంటి కల నెరవేరకుండా పోతుందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బిల్లుల అవినీతిపై విచారించి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పైడమ్మ కాలనీలోని ఇళ్లు


బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి-పెడన: పట్టణ పరిధిలోని దక్షిణ తెలుగు పాలెం లో నాటు సారా తయారు చేస్తున్న పేరు మాల రవిని మంగళవారం సెబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. రవి ఇంటి పరిసర ప్రాంతాల్లో 600 లీటర్ల బెల్లపు ఊటను, 20 లీటర్ల నాటు సారా, 25 కేజీల బెల్లం, ఐదు కేజీల అమ్మోనియా ధ్వంసం చేసినట్లు సబ్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించామని వారు పేర్కొన్నారు.



దుర్గమ్మకు బంగారు ఆభరణాలు అందజేత



ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్ర కీలాద్రి, విజయ వాడ దుర్గమ్మకు హైదరా బాద్‌కి చెందిన భాష్యం ప్రవీణ్, లావణ్య అమ్మవారికి కానుకగా 35 గ్రాముల బరువు గల బంగారు చైన్, 2 సూత్రాలను విరాళంగా బుధవారం ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి అమ్మవారి దర్శనం కల్పించగా, ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న శివ స్వామి

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను తాల్లాయపాలెంలోని శైవక్షేత్రం నుండి శ్రీశ్రీ శివ స్వామీజీ బుధవారం శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి విచ్చేయగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి ప్రసాదాలు, వస్త్రం, పండ్లు అందుకున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి రోజా



దుర్గమ్మను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా దంపతులు అమ్మవారి దర్శనార్థం బుధ వారం ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు ప్రసాదం, వస్త్రం, చిత్రపటం అందజేశారు.

కల్వర్టు పనులు ప్రారంభం

ప్రజాశక్తి, వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గంలోని 53వ డివిజన్‌లో సుమారు రూ.5 లక్షలతో కోమలవిలాస్ (కొరగంజి శేఖర్ బాబు సెంటర్) సెంటర్ వద్ద కల్వర్ట్ పనులను బుధవారం 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవ్ అప్పుజెరావు ప్రారంభించారు. శిల్పాశ్రమం వీధి, బ్రాహ్మణవీధి కల్వర్ట్ పనులు కూడా చేపట్టనున్నట్లు అప్పాజీరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొరగంజి భానుబాబు, సురకత్తుల రాంబాబు, దొడ్ల సుధ కాంట్రాక్టర్ రాయన ఆదిబాబు పాల్గొన్నారు.



15న ప్రజా పోరాట సమితి ర్యాలీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ ఎన్.టి.డి.పి.ఎస్ కాలుష్యంపై మార్చి 15న ప్రజా పోరాట సమితి భారీ నిరసన ర్యాలీ జరగనుందని పోరాట సమితి అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 35 రోజులుగా ప్రజా పోరాట సమితి ఏర్పాటు చేసి డాక్టర్ ఎన్.టి.టి.పి.ఎస్ కాలుష్యంపై పోరాటం చేస్తున్న ఎన్‌టిటిపిఎస్ యాజమాన్యం స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ పలు రకాల ఆరోగ్య సమస్యలతో, ఇళ్లల్లో కనీసం భోజనం చేయలేని పరిస్థితిలో ఉన్నార న్నారు. ర్యాలీలో బాధిత గ్రామాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మహేష్‌ను గెలిపించాలని తీర్మానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహిళల సంక్షేమం కోసం కష్టపడుతున్న జనసేన పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోతిన వెంకట మహేష్‌ను గెలిపించుకుందామని స్థానిక వీరమహిళలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. బుధవారం జనసేన కార్యాలయంలో మహిళల సమావేశం జరిగింది. రాబోయే ఎన్నికల్లో చేయాల్సిన పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా వైసిపి పాలనలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మహేష్ దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే అనేక అంశాలపై జనసేన తరుపున ఆందోళనలు చేపట్టామని, సోషల్ మీడియా వేదికగా అధికార వైసిపి నాయకులు చేసిన తప్పుడు ప్రచారాలనూ మహిళలు ధైర్యంగా తిప్పికొట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు మల్లెపు విజయలక్ష్మి, తిరుపతి అనూష, షేక్ షర్మిల, ఆకారపు విజయకుమారి, కరుణ, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం, కమ్యూనిస్టులను గెలిపించాలి

ప్రచారంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం, కమ్యూనిస్టులను గెలిపించి, అసెంబ్లీకి పంపితే ప్రజలగొంతును వినిపించడానికి వీలుంటుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు అన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలోని 28వ డివిజన్‌లోని భానునగర్, ఇతర ప్రాంతాల్లో ప్రజాసమస్యలను తెలుసుకుంటూ, ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ధరల పెరుగుదల, చెత్త పన్ను, ఆస్తి పన్ను, ఇతర పన్నుల భారాలు, అనేక రూపాల్లో ప్రజల ఇబ్బందులను స్థానికులు నేతల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ నగరాభివృద్ధి కోసం రానున్న ఎన్నికల్లో సిపిఎం, కమ్యూనిస్టులకు ఒక అవకాశం కల్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని మతోన్మాద బిజెపి, మోడీ, రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్షం టిడిపి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి టిడిపి, జనసేన పార్టీలు అంటకాగుతున్నాయని, వైసిపి ప్రభుత్వం అత్యంత నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో నగరం బాగుండాలంటే, అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టులు, సిపిఎంకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఆంద్రమాల్యాద్రి, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, కోటా కళ్యాణ్, నాయకులు ఎ వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ సుప్రజ, కృష్ణమూర్తి, టి ప్రవీణ్, ఆషా, శివ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో బాబూరావు, మాల్యాద్రి, తదితరులు

వైసిపి హయాంలో 43వ డివిజన్ అభివృద్ధి : ఆసిఫ్

ప్రజాశక్తి - భవానీపురం : వైసిపి ప్రభుత్వ హయాంలో 43వ డివిజన్ ఎంతో అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ పశ్చిమ ఇంచార్జి షేక్ అసిఫ్ తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ షేక్ ఆసిఫ్ అన్నారు. 43వ డివిజలో గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి సారధ్యంలో హెచ్‌బి కాలనీ ఎల్‌ఐసి ఆఫీస్ రోడ్ మసీదు రోడ్‌లో డివిజన్‌లో ప్రతి గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. డివిజన్లో కోట్ల రూపాయలతో సిసి రోడ్లు బిటి రోడ్లు పార్కులు కరెంటు స్తంభాలు అభివృద్ధి జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ.ఛైర్మన్లు తోలేటి శ్రీకాంత్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



డివిజన్ వాసులతో మాట్లాడుతున్న ఆసిఫ్

వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలని, మహాత్మ గాంధీ జాతియ ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్కవికలాంగుని పేరు నమోదు చేయాలని నూతనంగా ఎన్నికైన జగ్గయ్యపేట నియోజకవర్గ వికలాంగుల ప్రెసిడెంట్ వడ్డేపూడి ఉమామహేశ్వరావు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎలమంచిలి రాఘవ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గస్థాయి వికలాంగుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బ్యాక్ లాక్ పోస్టులు ప్రతి ఒక్క సంవత్సరం విడుదల చేయాలని, బస్సు పాసులు లేని వారికి పాసులు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పేద వికలాంగుడికి ఆర్థిక సహాయం అందజేశారు.

నియోజకవర్గ నూతన యూనియన్ ఎన్నిక

నియోజకవర్గ వికలాంగుల ప్రెసిడెంట్ వడ్డేపూడి ఉమామహేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, సెక్రెటరీ అచ్చయ్య, ట్రస్ట్ నాగరాజు, నియోజకవర్గం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ వికలాంగుల ప్రెసిడెంట్ ఉమా మహేశ్వరరావు ఘనంగా సత్కరించారు.



యూనియన్ నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

కాళీమాతకు వెండి కిరీటం బహూకరణ

ప్రజాశక్తి - జగ్గయ్య పేట : పట్ట ణంలోని వివేకానంద నగర్‌లో గల శ్రీకాళీమాత శివ దుర్గా భవాని అమ్మ వారి దేవాలయం 14వ వార్షికోత్సవం సందర్భంగా చివరి రోజు బుధవారం జరిగిన కార్య క్రమంలో భాగంగా మండప పూజ అనంతరం అన్న దానం నిర్వహించారు. అమ్మవారికి కొల్లా అనిల్ కుమార్, సునీత దంపతులు (ఎన్‌ఆర్‌ఐ) అమ్మవారికి పంచనాగ పడగలతో కూడిన 1,14,000/ విలువైన వెండి కిరీటాన్ని తల్లిదండ్రులు బ్రహ్మయ్య, లక్ష్మిరాజ్యం ద్వారా అర్చకులకు అందజేశారు.




పోషణ్ పక్వాడ కార్యక్రమం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పోషకాహార పక్షోత్సవాల్లో భాగంగా గోచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మిల్‌నట్స్ ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ చిల్లకల్లు ఎసిడిపిఓ నాగమణి, అంగన్వాడీ సూపర్ వైజర్ లు, సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భవానీ పురం : వైద్య ఖర్చుల నిమిత్తం తన సాయం కోసం వచ్చిన పలువురికి జనసేన నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బుధవారం భవానీపురంలోని ఐజా కార్యాలయంలో ఈ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గయా సుద్దీన్ మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో పలు కార్యక్రమాలను తాను నిర్వహి స్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా వన్‌టౌన్ ప్రాంతానికి చెందిన శాభాషి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని, భవానీ పురం ప్రాంతానికి చెందిన అండాలమ్మకు రూ.5వేలు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. శివరాజ్ కుమార్‌కు వైద్యం నిమిత్తం రూ.2వేలు, అనురాధకు రూ.5వేలు, అందించారు.



గర్భిణులు బాలింతలు, బాలికలకు రక్తహీనత పరీక్షలు

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని వెల్వడం సచివాలయం-2 అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, బాలికలకు రక్తహీనత పరీక్షలను బుధవారం నిర్వహించారు. 15 రోజులు పాటు కౌమార దశలో ఉన్న బాలికలు, గర్భిణులకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్తహీనత, ఐరన్ లోపం ఉన్నవారికి మాత్రలను అందజేశారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మైలవరం : పొట్టకూటి కోసం తాటి ముంజలు అమ్ముతూ జీవనం సాగిస్తున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. జి.కొండూరు మండలం కుంటముక్కల బిఎస్ఆర్ హోటల్ సమీపంలో హైవే వద్ద బుధవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం ఏ కొండూరు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన తుళ్లూరు వెంకటేశ్వరరావు (56), ఎన్నో ఏళ్లుగా తాటి ముంజలు అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో కుంటముక్కల హైవే రోడ్డు పక్కన ఉన్న మర్రిచెట్టువద్ద ముంజలు అమ్ముతూ ఉన్నాడు. విజయవాడ నుండి మైలవరం వైపు వస్తున్న కారు అదుపుతప్పి వెంకటేశ్వరావు పైకి దూసుకెళ్లడంతో తలకు తీవ్ర గాయం అవగా సంఘటన స్థలంలోనే వెంకటేశ్వరరావు మృతి చెందాడు. మతుడికి భార్య ఇద్దరు కుమార్తెలున్నారు. జి.కొండూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది బుధవారం ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు, గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. పట్టణంలోని వార్డు సచివాలయాలు, పీపీ యూనిట్‌లలో పిల్లలకు తట్టు, కంఠసర్పి, కోరింత దగ్గు, పోలియో, మెదడువాపు, నిమోనియా, ధనుర్వాతం వంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా టీకాలు వేసినట్లు పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ భాను మనోజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి రేష్మ బేగం తెలిపారు. హెల్త్ సూపర్వైజర్ కె.రవి, హెల్త్ విజిటర్స్ షేక్ ఆషాబీ, శ్యామల పర్యవేక్షణలో ఎఎన్‌ఎంలు, సచివాలయం సెక్రటరీలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలోని చింతల కాలనీతలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొలికపూడి శ్రీనివాసరావు పార్టీ నాయకుల, మహిళలతో కలిసి బుధవారం కాలనీలో రోడ్డుపై ఖాళీ బిందెలతో బైఠాయించారు. అసలే వేసవి కాలంలో ప్రజలకు మంచినీరు కూడా ఇవ్వకపోతే నగర పంచాయతీ పాలకవర్గం ఏం చేస్తుందని ప్రశ్నించారు. తక్షణమే నగర పంచాయతీ అధికారులు, పాలకవర్గం స్పందించి తిరువూరు పట్టణంలో ఏర్పడిన తాగునీటి తాగునీటి ఎద్దడిని పరిష్కరించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు బొమ్మసాని మహేష్, జనసేన నాయకులు లింగినేని సుధాకర్, పసుపులేటి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



కౌంటింగ్ కేంద్రంలో మూడంచెల భద్రత : కలెక్టర్



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: రాబోయే ఎన్నికల్లో కష్ణ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఓట్ల లెక్కింపు కేంద్రంలో మూడంచెల భద్రత కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, రిటర్నింగ్ అధికారులతో కలిసి కృష్ణ విశ్వ విద్యాలయం సందర్శించి ఓట్ల లెక్కింపునకు చేయవలసిన ఏర్పాట్లు గురించి అధికారులతో చర్చించారు. జిల్లాలో మచిలీపట్నం పార్లమెంటు, 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు భద్రపరి చేందుకు గుర్తించిన స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు రూములు, పరిశీలకుల గదులు, కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద, కౌంటింగ్ హాళ్ల వద్ద తీసుకోవాల్సిన భద్రతా చర్యలు గురించి జిల్లా ఎస్పీతో చర్చించారు. కౌంటింగ్ కేంద్రంలో అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు రాకపోకలకు మార్గాలు ఏర్పాటు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా కష్ణా విశ్వవిద్యాలయంలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో గల 7 అసెంబ్లీ నియోజక వర్గాల పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపునకై ఈవీఎంలు కౌంటింగ్ కేంద్రానికి తరలించడం జరుగు తుందన్నారు. 100 మీటర్లు, 200 మీటర్లు, 300 మీటర్ల పరిధిలో ప్రత్యేక భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. 24 గంటలు భద్రత కల్పించేందుకు మూడు షిఫ్టులలో సెక్యూ రిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే. చంద్రశేఖర రావు, పెనమలూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో డి.రాజు, గుడివాడ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో పద్మావతి, మచిలీపట్నం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం వాణి తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-కంకిపాడు : రానున్న ఎలక్షన్ దష్ట్యా కష్ణాజిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు, గన్నవరం డిఎస్పి ఆర్ జి జైసూర్య దిశా నిర్దేశకత్వంలో, కంకిపాడు మండలంలో ఈడుపుగల్లు ,పునాదిపాడు, గొల్లగూడెం, కోలవెన్ను, కుందేరు గ్రామాలలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్, కంకిపాడు సబ్ ఇన్స్పెక్టర్ డి సందీప్, సిబ్బంది పాల్గొన్నారు..



చెక్కులు పంపిణీ చేస్తున్న వికాస్ వైసిపి నాయకులు

చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ వైసిపి కార్యాలయం వద్ద బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ చేతుల మీదుగా నలుగురు లబ్ధిదా రులకు రూ 2.90 లక్షలు చెక్కులను లబ్దారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు పార్టీ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి గాజుల జయ గోపాల్, మండల యూత్ కన్వీనర్ చింతలపూడి బాలు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ధూమపానం ఆరోగ్యానికి హానికరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ధూమపానం చేసే వారితో పాటు సమాజానికి కూడా చేటు చేస్తుందని ఉయ్యూరు సీఐ హబీబ్ బాషా అన్నారు. ధూమపాన వ్యతిరేక దినోత్సవం పురస్క రించుకుని లయన్స్ ఆద్వర్యంలో బుధవారం పట్టణంలో విద్యార్థులతో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ సిగరెట్, బీడీ, చుట్ట కాల్చడం వల్ల కాల్చే వారితో పాటు ఇతరుల ఆరోగ్యానికి హాని కలిగిస్తుం దన్నారు. బహిరంగ ప్రదేశా ల్లో పొగ త్రాగే వారి ఆరోగ్యంతో పాటు ఇతరుల ఆరోగ్యం కూడా పాడు చేసిన వారవు తారని, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం చట్టరీత్యా నేరమని గుర్తుచేశారు. క్లబ్ అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్, లయన్స్ క్లబ్ క్యాబినెట్ ట్రెజరర్ నూకల వెంకట సాంబశివరావు, జోనల్ చైర్ పర్సన్ ఎస్ రామసత్యకిషోర్, కార్యదర్శి నల్లా శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఉయ్యూరు సీఐ హబీబ్ బాషా, లయన్ క్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్

బాలశౌరి నోరు అదుపులో పెట్టుకోవాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి విలువలకు తిలోదకాలు ఇచ్చి స్వార్థం కోసం పార్టీ మారిన ఆయన నోరు అదుపులో పెట్టుకొని మాటా డాలని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని దక్షిణ చిరువోలు లంక గ్రామం లో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ బాలశౌరికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మొదటిసారి అవకాశం కల్పించగా రెండోసారి వైఎస్ తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అవకాశం కల్పిస్తే ఎంపీ అయ్యారని గుర్తు చేశారు. తనకు బిక్ష పెట్టిన వారిపై విమర్శలు చేయడం బాలశౌరి దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు. పార్లమెంటు నియోజకవర్గంలో అన్ని స్థానాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని జోష్యం చెప్పారు. అనంతరం గ్రామంలో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 'చెప్పాడు అంటే చేస్తాడుఅంతే' కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం ఛానల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, నియోజకవర్గ యూత్ నాయకులు సింహాద్రి వికాస్, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచులు సనక సుబ్రమణ్యం, దాసరి విజయ్ కుమార్, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు



దక్షిణ చిరువోలు లంక గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రమేష్ బాబు

బాలశౌరిని విమర్శించడం తగదు : జనసేన



మాట్లాడుతున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి తన మంచితనంతో కేంద్రప్రభుత్వం సంస్థల నుంచి పెద్ద ప్రైవేట్ సంస్థల నుండి సిఎస్ఆర్ నిధులను రప్పించి మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టారని, అటువంటి బాలశౌరిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే రమేష్ బాబుకు లేదని జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు విమర్శించారు. మచిలీపట్నం పార్లమెంట్ అభివద్ధికి నిధులు తీసుకురావడంలో ఎంపీ చేసిన కషి లేకపోతే మిగిలిన ఎంపీలు అదేవిధంగా వారి నియోజకవర్గాలకు ఎందుకు నిధులు తీసుకురాలేకపో తున్నారని ప్రశ్నించారు. ఆరు కోట్ల నిధులను సమీకరించి అగ్నికుల క్షత్రియులకు వివిధ రూపాలలో సహాయం అందించారన్నారు.

రేపు రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గన్నవరం : ఈ నెల 15న గన్నవరం రిటైడ్ ఉద్యోగుల భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహనరావు తెలిపారు. శుక్రవారం ఉదయం10.30 నుండి మధ్యాహ్నం1 వరకు నిర్వహిస్తమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ వాడ వైద్యులు మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు కష్ణ సాయి దంత వైద్యశాల డాక్టర్స్ .టెస్టులు నిర్వహిస్తారని, రిటైర్డ్ ఉద్యో గులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అద్యక్షులు అవుటపల్లి మోహనరావు, కార్యదర్శి, షేక్ ఆదాంవల్లి పాల్గొన్నారు.



180 మంది రక్తదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ క్లబ్, పాలిటెక్నిక్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని గుడ్లవల్లేరు ఏ.ఏ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్.పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని గుడివాడ రూరల్ సిఐ కె.ఏసుబాబు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో 170 మంది పాలిటెక్నిక్ విద్యార్థులు, 10 మంది సిబ్బంది మొత్తంగా 180 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నార్త్ సౌత్ ఫౌండేషన్, అమెరికా వారి స్కాలర్షిప్స్ విద్యార్థులకు ఒక్కొక్కరికి 10వేలు చొప్పున ఆరుగురికి 60 వేల రూపాయలను సి ఐ చేతుల మీదుగా అందజేసినట్లు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ తెలిపారు. ఈకార్యక్రమంలో డా. కామినేని అచ్యుత్ బాబు, డైరెక్టర్, ఆంధ్ర హాస్పిటల్ బందం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరావు , సెక్రటరీ చలసాని శ్రీధర్ , ట్రెజరర్ మేరుగు పెరుమాళ్ళు పాల్గొన్నారు.


వైసిపిలో చేరిక



ప్రజాశక్తి గూడూరు : గూడూరు మండలం గూడూరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు సుమారు 40 కుటుంబాలు వైసిపి నాయకులు ఉప్పల రాము సమ క్షంలో వైసిపిలో చేరా రు. పెడన నియో జక వర్గ వైసిపి సమన్వ యకర్త శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము నాయకత్వానికి ఆకర్షితులై రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో, పెడన నియోజకవర్గ అభివద్ధి రాముతోనే సాధ్యమని నమ్ముతూ వైసిపి తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు.

ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని వినతి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో అర్హులైన 180 మంది బడుగు బలహీన వర్గాల పేదలకు గ్రామంలోనే ఇతర గ్రామాల మాదిరిగా అందుబాటులో ఉన్న పట్టా భూమిని కొని ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని బుధవారం రంగన్నగూడెం గ్రామ పంచాయతీకి చెందిన ఇళ్ల స్థలాల లబ్ధిదారులు బాపులపాడు తహసీల్దార్ ఏ.శ్రీనివాస్‌కు విన్నవించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని ఆయన అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసిల్దార్ కె.వి రమణకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదా రులు బాపులపాడు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ 2011 తర్వాత నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పేదలకు ఇంతవరకు ఇళ్ల స్థలాలు సేకరించి పట్టాలు ఇచ్చిన దాఖలాలే లేవన్నారు. గ్రామంలో ప్రస్తుతం 180 మంది పేదలు, నిరుపేదలు ఎస్.సీ, బి.సి,ఈ.బీ.సీ వర్గాల నుంచి ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.



వినతిపత్రం అందిస్తున్న మహిళలు

ఎఎన్ఎం, జిఎన్ఎం విద్యార్థులకు జపాన్లో ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి), నావిస్ హెచ్ఆర్ సంయుక్త ఆధ్వర్యంలో ఏఎన్ఎం, జిఎన్ఎం, బిఎస్‌సి నర్సింగ్ విద్యార్థులకు జపాన్లో కేర్ వర్కర్స్ ఇన్ హాస్పిటల్స్/ కేర్ హోం ఫెసిలిటీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డాక్టర్. పి. నరేష్ కుమార్ తెలిపారు. ఉత్సాహవంతులైన అభ్యర్థులు https://www.apssdc.in/home/onlineProgramRegistration లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9988853335 నంబర్లో సంప్రదించాలని కోరారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు బిసిల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు బి.రవిప్రకాష్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ శాఖ కార్యాలయంలో పొరుగు సేవల పద్ధతిలో నియామకానికి అర్హులైన అభ్యర్థులు ఈనెల 20వ తేదీలోపు సంచాలకుల వారి కార్యాలయం, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయోవద్ధుల సంక్షేమ శాఖ, డోర్.నెం.74-12-2, రాజనరేంద్ర బిల్డింగ్, మొదటి అంతస్థు, యనమలకుదురు రోడ్డు, కష్ణానగర్, విజయవాడ-520 007 చిరునామాలో అందజేయాలని కోరారు.

మొల్లమాంబ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : భావితరాలకు, మహిళలకు అత్తుకూరి మొల్లమాంబ ఆదర్శమని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. తెలుగులో మొదటి కవయిత్రి అత్తుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు బుధవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగాయి. మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలుగు భాషలో మొదటి కవయిత్రిగా పేరుగాంచిన మొల్లమాంబ రచయిత్రులకు స్ఫూర్తిదాయకమన్నారు. సంపూర్ణ రామాయణాన్ని తెలుగులో మనకు అందించిన మహానుభావురాలని పేర్కొన్నారు. ఆమెను చూసి ఎంతగానో నేర్చుకోవాలని, ప్రత్యేకించి మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. 1440లో సాధారణ కుమ్మరి కుటుంబంలో జన్మించి అప్పటి పరిస్థితుల్లోనే సాహిత్యంలో అసాధారణ పేరు ప్రఖ్యాతలు సంపాదించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) ఎ.మహేష్, మేనేజర్ బి శ్రీనివాస్ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్షల కిట్లు అందజేత



పరీక్షల కిట్లు అందజేస్తున్న సిఐ, హెచ్‌ఎం

ప్రజాశక్తి-మోపిదేవి : విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని చల్లపల్లి సిఐ నాగ ప్రసాద్ తెలిపారు. బుధవారం మోపిదేవి మండలం పెదప్రోలు జడ్పీ హైస్కూ ల్లో 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న 32 మంది విద్యార్థులకు దాతలు అందజేసిన ప్యాడ్లు, జామెంట్రీ బాక్స్, పెన్నులను సిఐ అందజేశారు. కీర్తిశేషులు రెబ్బ వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం కుమారులు ఉమామహేశ్వరరావు, వినోద్,కుమార్తె కాకి తిరుపతమ్మ ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు, పెన్నులు అందజేస్తున్నట్లు హెచ్‌ఎం విశాల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల ఎస్ఐ ప్రతాప్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ నాగప్రసాద్, ఎస్సై ప్రతాప్ రెడ్డి దాతలకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది,ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కవయిత్రి మొల్లమాంబకు నివాళి



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మొల్ల రామాయణంతో కీర్తిగడించిన మహనీయురాలు ఆతుకూరి మొల్లమాంబ అని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు కొనియాడారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను పురస్కరిం చుకుని బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి చాంబర్ వద్ద కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొల్లమాంబ తొలి తెలుగు మహిళా కవయిత్రిగా పేరు గడించారన్నారు. మొల్లమాంబ రాష్ట్రంలోని కడప జిల్లా బద్వేల్ పట్టణానికి సమీపంలోని మండల కేంద్రమైన గోపవరంలో జన్మించారన్నారు. వీరు రచించిన మొల్ల రామాయణం ఇతర రామా యణాలతో పోలిస్తే చాలా సరళమైనదన్నారు. సామాన్య ప్రజానీకానికి సైతం ఎంతో అర్థమయ్యే విధంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సాధికారత అధికారి జీ. రమేష్, సహాయ బీసీ సంక్షేమ అధికారులు వై ఇందిర, ఏ దివ్య, విజయ్ కుమార్, కుమ్మరి శాలివాహన సంఘ నాయకులు అంబటి బసవ శంకరరావు, బీసీ వసతి గహాల సంక్షేమ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ చంద్రశేఖర్‌ను కలిసిన ఆకుల



ప్రజాశక్తి-అవనిగడ్డ : వైసిపి బందరు పార్లమెంట్ ఇంచార్జ డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ ను వైసిపి జిల్లా యూత్ విభాగం కార్యదర్శి ఆకుల బాబి కుమార్ బుధవారం అవని గడ్డ లోని చంద్ర శేఖర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర రావుని పూల గుత్యాలతో శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని లక్ష్మీపురం కెసిపి గేట్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందారు. సేకరించిన వివరాల ప్రకారం మచిలీపట్నం చిలకలపూడి కి చెందిన ఎస్ శ్రీను చల్లపల్లి వైపు నుండి మచిలీపట్నం వెళుతుండగా కెసిపి గేటు ఎదురుగా చల్లపల్లి వైపు వస్తున్న ఇన్నోవా కారు బలంగా ఢీకొట్ట డంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 సమాచారం అందించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మచిలీపట్నం తరలిస్తుండగా మతి చెందారు. చల్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

క్రీడలతోనే మానసికోల్లాసం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్:: క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరకధారుఢ్యంతో పాటు చదువుకునేందుకు అవసరమైన మానసి కోల్లాసం, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని మానవత రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. కానుమోలు హైస్కూల్కు క్రీడాభివృద్ధికి అవసరమైన ఖోఖో పోల్సు మానవత సేవా సంస్థ ద్వారా హెచ్‌ఎం ఫద్మజ, పీడీ రామచంద్రుడుకు బుధవారం అందజేశారు. చదువుతో పాటు క్రీడలకు కూడా తగిన ప్రాధాన్యతనిస్తూ ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. శారీరకంగా బలంగా ఉంటేనే ఏకాగ్రతతో చదువు కోవడం ద్వారా పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం లో మానవత అధ్యక్షుడు కూరెళ్ల సుబ్బాచారి, కార్యదర్శి కళ్లేపల్లి నారా యణరావు, డైరెక్టర్లు కొట్నాని రామ చంద్రరావు, వేగిరెడ్డి సూర్య నారాయణ, జన్యావుల సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ఖోఖో పోల్స్ అందజేస్తున్న దృశ్యం

గ్రామ పంచాయితి కార్యాలయం, గంద్రాయి

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

ఆర్ఓసి నెం. 1/2023-24 — **టెండర్ ప్రకటన** — తేది : 13-03-2024

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, గంద్రాయి గ్రామ పంచాయితి నందు ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 28-03-2024 తేదీ ఉదయం 11-00 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ- 1	01-04-2024 నుండి 31-03-2025	1000/-
2.	పారిశుధ్య పనులు- 7 వ్యక్తులు	01-04-2024 నుండి 31-03-2025	7,000/-
3.	వీధి దీపములు నిర్వహణ- 1	01-04-2024 నుండి 31-03-2025	1000/-

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

కొత్తపల్లి లూర్దుమేరి
సర్పంచ్
గ్రామ పంచాయితి గంద్రాయి
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

బి.జగ్గయ్య,
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి గంద్రాయి
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

గ్రామ పంచాయితి కార్యాలయం, పోచంపల్లి

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

ఆర్ఓసి నెం. 3/2023-24 — **టెండర్ ప్రకటన** — తేది : 13-03-2024

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, పోచంపల్లి గ్రామ పంచాయితి నందు ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది.27-03-2024 తేదీ ఉదయం 11-00 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ- 1	01-04-2024 నుండి 31-03-2025	1000/-
2.	పారిశుధ్య పనులు- 3 వ్యక్తులు	01-04-2024 నుండి 31-03-2025	3,000/-
3.	వీధి దీపములు నిర్వహణ- 1	01-04-2024 నుండి 31-03-2025	1000/-

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం/- బూతుకూరి లక్ష్మీ
సర్పంచ్
గ్రామపంచాయతీ పోచంపల్లి
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

సం/- బి.జగ్గయ్య
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి, పోచంపల్లి
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

గ్రామ పంచాయితి కార్యాలయం, గౌరవరం

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

ఆర్ఓసి నెం. **4/2023-24** — **టెండర్ ప్రకటన** — **తేది : 13-03-2024**

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, గౌరవరం గ్రామ పంచాయితి నందు ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 26-03-2024 తేదీ ఉదయం 11-00గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ- 1	01-04-2024 నుండి 31-03-2025	1000/-
2.	పారిశుధ్య పనులు- 6 వ్యక్తులు	01-04-2024 నుండి 31-03-2025	6,000/-
3.	వీధి దీపములు నిర్వహణ- 1	01-04-2024 నుండి 31-03-2025	1000/-

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం/- ముత్తవరపు పావని
సర్పంచ్
గ్రామపంచాయతీ గౌరవరం,
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

సం/- బి.జగ్గయ్య
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి, గౌరవరం,
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

గ్రామ పంచాయితి కార్యాలయం, బూదవాడ

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

ఆర్ఓసి నెం. **145/2024.** — **టెండర్ ప్రకటన** — **తేది : 13-03-2024**

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, బూదవాడ గ్రామ పంచాయితి నందు ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 22-03-2024 తేదీ ఉదయం 11-00గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ- 18	01-04-2024 నుండి 31-03-2025	18,000/-
2.	వీధి దీపముల నిర్వహణ- 1	01-04-2024 నుండి 31-03-2025	1,000/-
3.	మంచినీటి నిర్వహణ- 1	1-04-2024 నుండి 31-03-2025	1000/-

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

గుగులోతు లక్ష్మీ బాలాజీ
సర్పంచ్
గ్రామ పంచాయితి బూదవాడ
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

సం/- బి.శివాజీ
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి బూదవాడ
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

గ్రామ పంచాయితి కార్యాలయం, షేర్‌మహమ్మద్‌పేట

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

ఆర్ఓసి నెం. 2/2023-24 — **టెండర్ ప్రకటన** — తేది : 13-03-2024

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, షేర్‌మహమ్మద్‌పేట గ్రామ పంచాయితి నందు ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 23-03-2024 తేదీ ఉదయం 11 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ- 1	01-04-2024 నుండి 31-03-2025	1000/-
2.	పారిశుధ్య పనులు- 7 వ్యక్తులు	01-04-2024 నుండి 31-03-2025	7,000/-
3.	వీధి దీపములు నిర్వహణ- 1	01-04-2024 నుండి 31-03-2025	1000/-

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం/- కె.శ్రీనివాసరావు,
ఎ.ఇ. పిఆర్
ప్రత్యేకాధికారి
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

సం/- సిహెచ్.వి.నాగేశ్వరరావు
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి షేర్‌మహమ్మద్‌పేట
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

గ్రామ పంచాయితి కార్యాలయం, ధర్మవరప్పాడు తండా

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

ఆర్ఓసి నెం. **/2024** — **టెండర్ ప్రకటన** — **తేది : 13-03-2024**

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, ధర్మవరప్పాడు తండా గ్రామ పంచాయితి నందు ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 23-03-2024 తేదీ ఉదయం 11-00గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ- 9	01-04-2024 నుండి 31-03-2025	9,000/-
2.	వీధి దీపముల నిర్వహణ- 1	01-04-2024 నుండి 31-03-2025	1,000/-
3.	మంచినీటి నిర్వహణ- 1	1-04-2024 నుండి 31-03-2025	1000/-

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

గుగులోతు మణి
సర్పంచ్
గ్రామ పంచాయితి ధర్మవరప్పాడుతండా
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

సం/- బి.శివాజీ
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి ధర్మవరప్పాడు తండా
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: విజయవాడ నగరానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు స్ఫూర్తి శ్రీనివాస్ 'పిచ్చుకను చేసుకుందామా మచ్చిక' అనే నినాదంతో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక సంస్థల సహకారంతో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సేవ్ స్పారో ఆర్ట్ కాంటెస్ట్ పోస్టర్‌ను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పిచ్చుకల మనుగడకై గత కొన్ని సంవత్సరాలుగా స్ఫూర్తి శ్రీనివాస్ చేస్తున్న కృషిని అభినందించారు. ముఖ్యంగా వాటికి ఆవాసాలు ఏర్పాటు చేయడం వాటి పట్ల అవగాహన కల్పించేందుకు ఆర్ట్ కాంటెస్ట్ అండ్ ఎగ్జిబిషన్ నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ నెల 20వ తేదీ ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ ఆర్ట్ కాంటెస్ట్‌లో విద్యార్థులు, చిత్రకారులు పాల్గొని పర్యావరణం పట్ల తమకున్న బాధ్యతను తెలియపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జాషువా సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణరావు, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ఉమెన్ వింగ్ ఇన్చార్జి సంధ్యారాణి, వర్కింగ్ కమిటీ మెంబెర్ శ్రావణ్‌కుమార్, టీం మెంబెర్స్ లక్ష్మి ప్రియాంక, చందు పాల్గొన్నారు.

యువత కోసం సెన్‌హైసర్ హెడ్‌ఫోన్లు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

ఆడియో ఎక్సలెన్స్‌లో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్న సెన్ హైసర్ నూతనంగా ఫ్లస్ హెడ్‌ఫోన్లను యువత కోసం సరికొత్తగా రూపొందించినట్లు సంస్థ ఇన్‌ఛార్జి ఎం.ఎస్.ప్రసాద్‌రావు తెలిపారు. ఆటోనగర్‌లోని సన్ హైసర్ కార్యాలయంలో నూతనంగా రూపొందించిన హెడ్‌ఫోన్ల గురించి తెలియచేసేందకు విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సన్‌హైజర్‌అసెంటమ్ సంస్థ వైర్‌లెస్, ఫ్లస్ హెడ్‌ఫోన్లను నూనతంగా ఆవిష్కరించినట్లు తెలిపారు. వీటి విక్రయాలను ఇప్పటికే ప్రారంభించామని తమ సంస్థ షోరూమ్‌తో పాటు అన్ని ఎలక్ట్రానిక్ షోరూమ్‌లలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇవి రూ.12,990, రూ.15,990గా ధర నిర్ణయించారని తెలిపారు. అత్యాధునిక హెబ్‌ఫోన్లు నలుపు,తెలుపు రంగుల వేరియంట్‌లలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

పెప్సికో నూతన ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రానున్న వేసవి సందర్భంగా వినూత్నమైన ప్రచారంతో ముందుకు వెళ్లేందుకుగాను యే దిల్ మాంగే మోర్ పేరుతో వినూత్న ప్రచారాన్ని ప్రారంభించినట్లు పెప్సికో సంస్థ అధినేత శైలజా జోషి తెలిపారు. ముఖ్యంగా యువత ఎక్కువ మంది శీతల పానీయాల పట్ల ఆసక్తి చూపుతుంటారని అటువంటి వారి కోసం సరికొత్తగా ఎప్పటికుడు అందిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే సరికొత్తగా నూతన ప్రచారంతో వేసవి సందర్భంగా ముందుకు వస్తున్నామన్నారు. నూతన పెప్సికో ప్రచారం టీవీ, డిజిటల్, అవుట్‌డోర్, సోషల్‌మీడియాలో కూడా విస్తరిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో మరింత స్థాయిలో పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: స్థానిక నారాయణ నగర్ ఎస్ టి కాలనీ అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని గర్భవంతులు, బాలింతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ సిహెచ్ ఆదిలక్ష్మి, చల్లపల్లి పంచాయతీ ఈవో పేర్ని మాధవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పార్కులను అభివృద్ధి చేయండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు



పార్కు స్థలాలను అభివృద్ధి చేయాలని ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్: అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారిన పార్కులను అభివృద్ధి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. విజయవాడ సెంట్రల్ సిటీ 62వ డివిజన్ ఎల్‌బిఎస్ నగర్‌లో ఉన్న పార్కును అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ విజయవాడ నగరంలో అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటిని కబ్జా చేసేందుకు చూస్తున్నారని అన్నారు. ఈ స్థలాల్లో పార్కులను అభివద్ధి చేయాలని, కల్యాణ మండపాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఖాళీ స్థలాలను పార్కులుగా మార్చకపోవడం వల్ల చెత్తకు నిలయాలుగా మారాయని, మందుబాబులకు, గంజాయి బ్యాచ్‌కు అడ్డాగా మారుతున్నాయని తెలిపారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై గత ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుగానీ, ప్రస్తుత ఎమ్మెల్యే మల్లాది విష్ణుగానీ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పార్కులో ఉన్న చెత్తను తొలగించే నాథుడే లేకపోవడంతో ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో నాయకులు వచ్చి హడావుడిగా ఒక గేటు తగిలించారని, కొద్ది రోజులకే అది ఊడిపోయిందని, దీనిని బట్టే వారి పనితనం అర్థమవుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, సిపిఎం అభ్యర్థులకు అధికారం ఇస్తే పార్కు అభివద్ధితో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీదేవి, కె.దుర్గారావు, ఎం.సీతారాములు, నాగేశ్వరరావు, రామాంజనేయులు, పి.సాంబిరెడ్డి, సూరిబాబు, నాగరాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఆర్‌లో ఓటు హక్కుపై అవగాహన



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశాల మేరకు జిల్లా యువజన సంక్షేమ అధికారి, జిల్లా స్వీప్ నోడల్ అధికారి యు.శ్రీనివాసరావు, ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. యువత ఎన్నికల్లో ఓటు సద్వినియోగం చేసుకోవాలని, ఓటు ఆవశ్యకతను సమాజానికి తెలియజేసేందుకు కషిచేయాలని సూచించారు. వివిధ యాప్‌లపై అవగాహన పెంపొందించుకోవాలని.. ఓటు వేయడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని తెలియజేశారు. ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఓటును ఆయుధంగా మన ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉపయోగించుకోవాలని యువతని కోరారు. ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె రమేష్ మాట్లాడుతూ యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని.. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి తమ వంతు కషి చేయాలని సూచించారు. విలువలతో కూడిన ఓటింగ్‌పై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీనివాసరావు, శాంతి భాయ్ తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో పోలీస్ కవాతు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ వన్‌టౌన్ సిఐ దుర్గ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వన్‌టౌన్ స్టేషన్ పరిధిలో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ వెస్ట్ ఏసీపీ మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు వన్‌టౌన్ పరిధిలో ఎన్నికల నిర్వహణ దష్ట్యా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, పోలీసుల విధులకు ఆటంకం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ శాంతియుతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, వారికి ధైర్యం నింపడానికి ఈ మార్చ్ ఫాస్ట్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.



శాంసంగ్ వాషింగ్ మెషిన్లు విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ అయిన శాంసంగ్ నుండి ఆటోమేటిక్ ఫ్రంట్‌లోడ్ వాషింగ్ మెషీన్‌లను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు శాంసంగ్ మార్కెటింగ్ ప్రతినిధి కె.రాజశేఖర్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని శాంసంగ్ షోరూమ్ నందు నూతన వాషింగ్ మెషీన్లను పరిచయం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి ఆటోమేటిక్ ఫ్రంట్‌లోడ్ వాషింగ్ మెషీన్ యొక్క కొత్త శ్రేణిని ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈకొత్త శ్రేణి వాషింగ్ మెషీన్‌లు 11 కిలోల విభాగంలో ఏఐ వాష్, క్యూ డ్రైవ్, ఆటో డిస్పెన్స్ వంటి అధునాతన ఫీచర్లతో వచ్చిన మొట్ట మొదటి ఉత్పత్తి అన్నారు. ఇవి లాండ్రీని 50 శాతం వేగంగా చేయడానికి, 45.5 శాతం మెరుగైన ఫ్యాబ్రిక్ సంరక్షణను అందిస్తూ 70 శాతం ఎక్కువ సమర్థవంతమైనవని తెలిపారు. క్వీన్ డ్రైవ్ వాష్ సమయాన్ని 50 శాతం వరకు తగ్గిస్తుందన్నారు. నీరు, శక్తిని ఆదా చేయడం ద్వారా మెరుగైన పనితీరు, స్థిరత్వానికి దోహదపడుతుందన్నారు. కొత్త శ్రేణి ఆటో డిస్పెన్స్ ,ఏఐ వాష్ దీని ప్రత్యేకత అన్నారు.

మొల్లమాంబ జీవితం స్ఫూర్తిదాయకం : కలెక్టర్


మొల్లమాంబకు నివాళులర్పిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ: తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు, సాహిత్య విలువలు చాలా విశిష్టమైనవని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాలలు అలంకరించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్య రంగానికి మొల్లమాంబ చేసిన సేవలు, తేట తెలుగు పద్య కావ్యం మొల్ల రామాయణం, ఆమె వర్ణనా మాధుర్యం తదితరాలను స్మరించుకున్నారు. చిన్న చిన్న పదాలతో గొప్ప అర్థం వచ్చేలా రచన చేసిన ఆమె సాహిత్య ఔన్నత్యం స్ఫూర్తిదాయకమని.. రాష్ట్ర ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో కేఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇన్‌ఛార్జ్ బీసీ సంక్షేమ అధికారి కిరణ్మయి, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శిరీషకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

కానురులోని ప్రసాద్ వి పొట్లూరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఉద్దగిరి శిరీష కు వెల్లూరు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కళాశాల అమరావతి సంస్థ డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ కె.శివాజీ తెలిపారు. విట్ కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి చందన పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ డిగ్రీ నీ ప్రదానం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా శిరీషను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.



మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

నేడు తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా

ప్రజాశక్తి-గుడివాడ

రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మార్చి 14 చలో ఢిల్లీ సందర్భంగా గుడివాడ ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర జరిగే ధర్నా కార్యక్రమంలో రైతులు,కార్మికులు పాల్గొని మద్దతు తెలపాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి కోరారు. గుడివాడ సిఐటియు కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ చట్టం తేవాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని, 60 సంవత్సరాలు నిండిన రైతులకు వ్యవసాయ కార్మికులకు నెలకు 6000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతురాజు, వి నాగబాబు, సిఐటియు నాయకులు ఆర్ కొండ తదితరులు పాల్గొన్నారు.